కార్యకర్తల కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

పాన్‌గల్‌లో పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

పెబ్బేరు, జనవరి 29 : పెబ్బేరు మండలం సూగూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. బోయ బీసన్న, జూదం రాజు అనా రోగ్యం, అప్పుల బాధతో మృతి చెందగా, ఆయన వారి కుటుంబాలకు ధైర్యం చెప్పి, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలా గే పెబ్బేరు పట్టణానికి చెందిన బుచ్చయ్యశెట్టి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను నిరంజన్‌రెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాములు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ కరెస్వామి, సింగిల్ విండో అధ్యక్షుడు జగన్నాథం, నాయకులు వెంకటేశ్, సాయినాథ్, ఎల్లారెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పాన్‌గల్, జనవరి 29 : మండలకేంద్రానికి చెందిన సుభద్రమ్మ(75) బుధవారం అనా రోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మాజీసర్పంచ్ గోపాల్‌రెడ్డి, విండో డైరెక్టర్ బాలరాజు, భాస్కర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, తిరుపతయ్యనాయుడు, రాంచందర్‌రావు, సాయిలు పాల్గొన్నారు.

జోగులాంబ సన్నిధిలో మాజీ మంత్రి

అలంపూర్, జనవరి 29 : పట్ట ణంలోని జోగులాంబ, బాలబ్రహ్మే శ్వర స్వామి ఆలయాలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈవో పురేందర్‌కుమార్ అర్చకులతో కలిసి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మాజీ మంత్రి ఉభయ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విద్యార్థులకు ఆచరణాత్మక విధానంతో బోధించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

విద్యార్థుల ప్రదర్శలను పరిశీలిస్తున్న కలెక్టర్ , అదనపు కలెక్టర్

వనపర్తి టౌన్, జనవరి 29 : విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రాన్ని ఆచరణాత్మక విధానంతో బోధిస్తే సులు వుగా పట్టు సాధిస్తారని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం కలెక్ట రేట్‌లో కలెక్టర్ ప్రత్యేక నిధులతో కొను గోలు చేసిన 116 సైన్స్ ఫెయిర్ కిట్లను ప్రభుత్వ పాఠశాలలకు కలెక్టర్ అంద జేశారు. ఇండియా లిట్రసి ప్రోగ్రాం వారు రూపొందించిన సైన్స్ ఫెయిర్ కిట్లను ఇప్పటివరకు రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారు 83 ప్రభుత్వ పాఠశాలలకు 244యూనిట్లు అందించి ఉండగా మిగిలిన పాఠశాలలకు రూ.6.57ల క్ష వ్యయంతో కలెక్టర్ ప్రత్యేక నిధుల నుంచి కొను గోలు చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైజ్ఞానిక శాస్త్రంలోని పాఠ్యాంశాలను ఆచర ణాత్మక విధానంలో చూపిస్తూ బోధిస్తే సులువుగా అర్థం చేసు కోవడమే కాకుండా ఎప్ప టీ మరచిపోరన్నారు. తద్వారా చక్కటి ఫలితాలు సాధిస్తారని చెప్పారు. ప్రతి సైన్స్ ఉపాధ్యా యుడు వీటిని సద్వినియోగం చేసు కొని విద్యార్థులకు ప్రయోగాత్మక విధానంలో బోధించడం ప్రారంభించాలన్నారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ జిల్లాలో విద్యాశాఖను బలోపేతం చేయడం కోసం ఎంతో కృషి చేస్తున్నారని, ఇటీవల కేజీబీవీలో కోడింగ్ క్లాసెస్ ఇంటర్మీడియట్ విద్యార్థులను ఐఐటీ కళాశాలకు తీసుకువెళ్లి చూపించడం ఆయన ఆధ్వర్యంలోనే జరి గిందన్నారు. అదే విధంగా జిల్లాలో 35ఏండ్లుగా రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ద్వారా అందిస్తున్న సేవలు ప్రశంస నీయమని కలెక్టర్ సెక్రటరీ చిన్నమ్మా థామ స్ను కొనియా డారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ ఆధ్వర్యంలో పాఠశాలకు అందజేస్తున్న ఈ సైన్స్ కిట్లను సక్రమంగా వినియోగించే బాధ్యత సైన్స్ ఉపాధ్యాయులు తీసు కోవాలని సూచించారు. ఆర్టీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ ఆర్టీఎస్ తరపున ఇద్దరు అనాథ విద్యార్థినులకు రూ.లక్ష స్కాలర్‌షిప్‌ను అందజేశారు. అదేవిధంగా బేటి బచా వో-బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గతేడాది ప్రభుత్వ పాఠశాలల్లో, కేజీబీవీల్లో పదో తరగతి, ఇంటర్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మెరిట్ , ప్రశంసాపత్రాలు, మెమెంటోలను అందజేశారు. అదేవిధంగా జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలసం దర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రోడ్డు భద్రతపై నిర్వహించిన డ్రాయింగ్ , క్విజ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సైతం ప్రశంసా పత్రాలను అంద జేశారు. అనంతరం కలెక్టర్ సైన్స్ కిట్ల ద్వారా విద్యార్థులు చేసిన ప్రయోగాలను తిలకించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని, సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి, సైన్స్ అధికారి శ్రీనివాస్, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయేతర భూమి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఫ్రీజ్ చేయాలి

రైతు భరోసా సర్వే సందర్భంగా జిల్లాలో గుర్తించిన వ్యవసా యేతర భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఫ్రీజ్ చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం క లెక్టరేట్ నుంచి తాసీల్దార్లు, ఏవోలతో వెబ్ కాన్ఫరెన్స్ ద్వా రా సమీక్ష నిర్వ హించారు. ప్రభుత్వం ద్వారా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేసే ప్రక్రియ ప్రారం భమైందని, అర్హులైన ప్రతి రైతు కూ రైతు భరోసా అందేవిధంగా చూడాలన్నారు. రైతు భూమిలోని కొంత భాగం వ్యవసాయం చేస్తూ మరికొంత భాగం వ్యవసా యేతర భూమిగా మార్చిన వాటిని విడదీసి వ్యవసాయ యోగ్యం ఉన్న భూమికి రైతు భరోసా పడాల్సి ఉంటుందన్నారు. దీని కోసం ఎంత భూమి వ్యవసాయేతర భూమి ఉందో దానిని మాత్రమే ఆన్‌లైన్‌లో ఫ్రీజ్ చేయాల్సి ఉంటుందని వివరించారు. తాసీల్దార్లు, వ్యవసాయ అధికారులు కూర్చొని సమన్వయంతో ఫ్రీజింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రేషన్‌కార్డుల విషయంలో ఏదైతే కొత్త దరఖాస్తులు ఫిర్యాదులు వచ్చాయో వాటిని క్షుణ్ణంగా పరిశీలించి రేషన్ కార్డుకు అర్హులైన జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, జి.వెంక టేశ్వర్లు, డీఏవో గోవింద్‌నాయక్, తాసీల్దార్ మదన్‌మో హన్, తాసీల్దార్లు, ఏవోలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

వనపర్తి టౌన్, జనవరి 29 : సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ టేబుల్ క్యాలెండర్‌ను బుధవారం కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్య క్షుడు మద్దిలేటి, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి మోహన్‌బాబు, జిల్లా బాధ్యులు సునిల్‌కుమార్, వెంకటరమణ, శివుడు, మల్లికార్జున్, శివశంకర్, ఈశ్వర్, కిర ణ్‌కుమార్, దర్గయ్య, మహేశ్వరాచారి ఉన్నారు.

జంతువులపై కరుణతో ఉండాలి

- జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి

నాగవరంలో సదస్సులో మాట్లాడుతున్న జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి

వనపర్తి,జనవరి 29(నమస్తే తెలంగాణ) : జంతువులపై మనుషులు కరుణా హృదయంతో మెలగాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం నాగవరంలో సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని బాలికల పాఠశాల, కళాశాల విద్యార్థులకు జంతు సంరక్షణ, వాటి చట్టాలపై అవగాహన సదస్సు నిర్వ హించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా డాక్టర్ వెంక ట్రేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. జంతువులకు ఆహారం, నీరు క్రమం తప్పకుండా అందించాలని, పెంపుడు జంతువులకు ఎప్పటికప్పుడు రోగనిరోధక టీకాలు వేయించాలన్నారు. వీధి కుక్కలను చంపడం, హింసిం చడం చట్టా ల్యా నేరమన్నారు. వణ్యప్రా ణులు ఎవరి కైనా కని పిస్తే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని, అదు పులోకి తీసుకుంటే సురక్షితమైన అటవీ ప్రాంతంలో వాటిని వదిలి వేయాలని ఆయన చెప్పారు. అవగా హన సదస్సులో ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, పశుసంవర్ధక శాఖ సిబ్బంది డాక్టర్ మల్లేశ్, డాక్టర్ శ్యాం, డాక్టర్ మౌనిక, డాక్టర్ వెంకటేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలతో సంపూర్ణ ఆరోగ్యం

- జిల్లా వైద్యారోగ్య ఇమ్యూనైజేషన్ అధికారిణి పరిమళ

బుద్దారంలో టీకాలపై చిన్నారుల తల్లులకు అవగాహన కలిగిస్తున్న డాక్టర్ పరిమళ

గోపాల్‌పేట, జనవరి 29 : వ్యాధి నిరోధక టీకాలతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరు తుందని క్రమం తప్పకుండా ఇమ్యూ నైజేషన్ షెడ్యూల్ ప్రకారం వ్యాక్సి నేషన్ వేయాలని జిల్లా వైద్యా రోగ్య ఇమ్యూ నైజేషన్ అధికారిణి పరిమళ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలోని ఆరోగ్య ఉప కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాలను బుధవారం ఆమె తనిఖీ చేశారు. చిన్నారుల వ్యాధి నిరోధక టీకాల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి కృష్ణకుమారి, డాక్టర్ చాంద్ పాషా, జిల్లా ఇమ్యునైజేషన్ కో ఆర్డి నేటర్ బాల చుద్రయ్య, కమ్యూనిటీ హెల్త్ అధికారి సిద్ధగౌడ్, హెచ్ ఈవో డాక్య, సూపర్‌వైజర్లు సుచిత్ర, నాగమణి, కౌసల్య చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్ క్రీడాకారులకు అభినందన

వనపర్తి టౌన్, జనవరి 29 : తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను బుధవారం జిల్లా క్రీడల అధికారి సుధీర్‌కుమార్‌రెడ్డి, వనపర్తి సీఐ కృష్ణ వేర్వేరుగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో జరి గిన రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో వనపర్తి జిల్లా నుంచి గుజరియో కరాటే అండ్ కిక్ బాక్సింగ్ అకాడమీ విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచారు. 11స్వర్ణ, 2 రజత , కాంస్య పతకాలు సాధించారని చెప్పారు. పతకాలు సాధించిన వారిలో డి.అనన్య, హరిణి, ఝాన్సీ , రుద్ర, కృష్ణ చైతన్య, యోగి, సిద్ధార్థ, సాయి రేవంత్, హరీశ్, కార్తీకేయ, మల్లేశ్, మోక్షిత, కరుణాకర్, పవన్‌కుమార్ ప్రతిభా చాటారని చెప్పారు. ఫిబ్రవరి 1 నుంచి 5వ తేదీ వరకు ఢిల్లీలో జరుగనున్న అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటి రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు సాధించాలని ఆకాంక్షించారు. అభినందించిన వారిలో సీపీఐ నాయకులు గోపాలకృష్ణ, శ్రీహరీ, మాస్టర్లు శివకృష్ణయాదవ్, వరుణ్, చంద్రకాంత్, మణికంఠ, జ్ఞానేశ్వర్, శ్రీనాథ్, రేణుక, కీర్తన తదితరులు ఉన్నారు.

భద్రత పటిష్టంగా ఉండాలి

- కలెక్టర్ సంతోష్

ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్

గద్వాల, జనవరి 29 : ఈవీఎంలు భద్రపర్చిన స్ట్రాంగ్ గది వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని కలెక్టర్ సంతోష్ సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ఆవర ణలోని గోదాంలో ఈవీఎంలు భద్రపర్చిన స్ట్రాంగ్ గదిని కలెక్టర్ సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతిని ధులతో కలిసి తనిఖీ చేశారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపర్చిన స్ట్రాంగ్ గదితో పాటు భద్రత నిర్వహ ణను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో గద్వాల తాసీల్దార్ మల్లికార్జున, ఎన్నికల విభాగ అధికారి కరుణాకర్, సురేశ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

జాబ్ డ్రైవ్‌ను సద్వినియోగపర్చుకోవాలి

గద్వాల జెడ్పీ సెంటర్, జనవరి 29 : జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. కలెక్టరేట్‌లో ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ వారి జాబ్ డ్రైవ్ వాల్ పోస్టర్‌ను బుధవారం కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూలాండ్ లాబొ రేటరీష్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9:30 గంటలకు ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వర్చువల్ క్లాస్ రూంలో జాబ్ డ్రైవ్ నిర్వ హిస్తారని తెలిపారు. 2022 నుంచి 2025 వరకు బీఎస్సీ లేదా ఎంపీసీ చదివిన వారు అర్హులన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ షేక్ కలందర్ బాషా, ఐక్యూఏసీ కోఆర్డి నేటర్ రాధిక, సత్తెమ్మ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు జబ్బార్,ఆంజనేయులు

వనపర్తి, జనవరి 29 (నమస్తే తెలంగాణ): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ జబ్బార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా సీఐటీయూ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లాలో సీపీఎం ఆధ్వర్యంలో 2007-08లో జరి గిన భూ పోరాటం సందర్భంగా జిల్లాలో అనేక చోట్ల పేదలకు పట్టాలు ఇచ్చారని, అలాంటి వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. అలాగే అర్హులందరికి రేషన్ కార్డులిచ్చి 14రకాల వస్తు సామగ్రిని రేషన్ షాపుల నుంచి పంపిణీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మికులకు వ్యతి రేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కోటి మంది వరకు ఉన్న స్కీం వర్కర్స్‌ను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇటీవలి సంగారెడ్డిలో నిర్వ హించిన సీపీఎం మహాసభలో 50 వరకు తీర్మానాలు చేశారని, వీటి అమలు కోసం రాబోయే రోజుల్లో బలమైన ఉద్యమాలు, ప్రజా పోరా టాలు సీపీఎం చేపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని అమరచింతకు చెందిన జాన్ వె స్లీని సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు పార్టీ రాష్ట్ర నాయకత్వానికి జబ్బార్, ఆంజ నేయులు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నాయకులు బాల్‌రెడ్డి, రాజు, లక్ష్మి, ఆంజ నేయులు, పర మేశ్వరాచారి, రాములు, రాబర్ట్, బీసన్న, మహేశ్, ఉమా, సాయిలీల పాల్గొన్నారు.

వనపర్తిలో బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్‌ను సన్మానిస్తున్న టీటీయూ నేతలు

మాజీ కౌన్సిలర్‌కు సన్మానం

వనపర్తి టౌన్, జనవరి 29 : జిల్లా కేంద్రంలోని 32వ వార్డు మాజీ కౌన్సిలర్ నాగన్నయాదవ్‌ను తెలంగాణ టీచర్స్ యూనియన్ నేతలు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదేండ్ల కాలంలో బీఆర్ఎస్ కౌన్సిలర్‌గా ప్రజలతో నిత్యం సంబంధాలను కొనసాగించి వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. సన్మానించిన వారిలో టీటీయూ సంఘం రాష్ట్ర నాయకులు వెంక ట్రేశ్వర్‌రావు, సక్రునాయక్, జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్, కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, మండల బాధ్యులు వెంకటేశ్, రాజేశ్ ఉన్నారు.

పేదల పాలిట వరం 'సీఎంఆర్ఎఫ్'

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల జెడ్పీ సెంటర్/మల్దకల్, జనవరి 29 : పేదలపాలిట సీఎంఆర్ఎఫ్ పథకం వరమని ఎమ్మెల్యే కృష్ణమో హన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మల్దకల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 15మంది బాధితులకు రూ.5.47 లక్షల విలువ గల చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, గడ్డం కృష్ణారెడ్డి, జంబు రామన్ గౌడ్, పటేల్ ప్రభాకర్‌రెడ్డి, సత్యారెడ్డి, రాజారెడ్డి, విష్ణు, శ్రీను, సుదర్శన్, సుధాకర్, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కొత్తకోట, జనవరి 29 : కొత్తకోట మున్సిపాలిటీలో 3వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గౌనికాడి బాలన్న బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ సీడీసీ చైర్మన్ బీసం చెన్న కేశవరెడ్డి అక్కడకి చేరుకొని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో అయ్యన్న, రాములు యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ వెంకటన్న గౌడ్, సంధ్యా శ్రీను, జలంధర్‌రెడ్డి, అమాలి యాది ఉన్నారు.

వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

రేవల్లి, జనవరి 29: దవా ఖాన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి మాట్లాడుతూ రేవల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆరు నెలల వేతనాలు చెల్లిం చడం అరకొరక జీతాలతో నెట్టు కొస్తున్న కార్మికుల జీవితాలు అగమ్య గోచరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలల వేతనాలు తక్షణమే విడుదల చేయాలని లేక పోతే అందోళ కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్ యూనియన్ నాయకులు సిద్దు, జహేరా, లక్ష్మమ్మ ఆశాబీ, వెంకటమ్మ, ఇందిరమ్మ, లక్ష్మీదేవమ్మ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

అమరచింత, జనవరి 29: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సురేశ్ సూచించారు. మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఎదుట బుధవారం ఆయన సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ షేక్‌దాదా షాఖలి, రాములు, సిబ్బంది పురుషోత్తం, రామకృష్ణ, పర్వతాలు ఉన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్

గట్టు, జనవరి 29 : చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందనే విషయాన్ని ప్రతిఒక్కరూ తెలుసు కోవాలని డీఎస్పీ మొగులయ్య అన్నారు. మండలంలోని చాగదోణ జెడ్పీ హైస్కూల్‌లో మాజీ ఎంపీపీ విజ య్‌కుమార్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజ య్‌కుమార్, డీటీ శివశంకర్, ఎస్సై కేటీ మల్లేశ్, హెచ్ఎం అయ్యస్వామి, మాజీ సర్పం చులు ఆంజనేయులు గౌడ్ శంకరన్న, మోటివేషనల్ స్పీకర్ ఉరుకుందు శెట్టి పాల్గొన్నారు.

బడి వద్ద గుడి వద్దు

గట్టు, జనవరి 29 : బడి వద్ద గుడి నిర్మాణం వద్దంటూ ముచ్చోనిపల్లి గ్రామస్తులు అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు వినతిపత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బడి సమీపంలో గుడి నిర్మాణం చేపట్టడం వల్ల అనేక రకాల అంతరాయాలు ఏర్పడుతాయన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు పాఠశాల సిబ్బందితోపాటు విద్యాశాఖాధికారులకు చెప్పినాకూడా పట్టించుకోవడంలేదన్నారు. కార్యక్రమంలో స్థానికులు బండారి సునంద్, ప్రవీణ్, భాస్కర్, దేవేంద్ర, సుమన్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

కొత్త కోట, జనవరి 29 : మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కేతావత్ శాంతమ్మ(30) గతేడాది అప్పంపల్లికి చెందిన ఓ మేస్త్రీ గుంపులో కూలి పనికి వెళ్లింది. అక్కడ పని విషయంలో ఒక వ్యక్తితో గొడవ జరగడంతో మంగళవారం రాత్రి దుప్పల్లి గ్రామానికి చేరుకున్నది. గుంపులో గొడవ జరి గిన విషయం భర్త రమేశ్‌కు, పిల్లలకు చెప్పడంతో ఉదయం మాట్లాడుదామని సర్ది చెప్పారు. బుధవారం ఉదయం ఇంట్లో కూర్చున్న చోటే శాంతమ్మ మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు.

చికిత్స పొందుతూ ..

అలంపూర్ చౌరస్తా, జనవరి 29 : కర్నూల్ ప్రభుత్వ దవా ఖానలో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకున్నది. ఎస్సై మహేశ్ కథనం ప్రకారం ఉండ వెల్లి మండల శేరుపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు, రాములమ్మ దంపతులకు పెద్ద కూతురు శిరీషకు (19) 3నెలల కిందట చిన్నచింతకుంట మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డితో వివాహం చేశారు. భర్తకు ఎలాంటి సంపాదన లేకపోవడం, పని చేయక పోవడంతో తరచూ భార్యా భ్ధలు గొడవపడే వారన్నారు. ఈ క్రమంలో ఈనెల 25వ తేదీన భార్యా భ్ధలు శేరుపల్లి గ్రామానికి వచ్చారు. 26వ తేదీన ఇద్దరు భార్యాభర్తలు అదే విషయంపై గొడవ పడ్డారు. దీంతో శిరీష ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురు గుమందు తాగింది. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందిందని తండ్రి శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తి మృతి

అలంపూర్ చౌరస్తా, జనవరి 29 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయపడి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన ఘటన చోటుచేసుకున్నది. ఎస్సై మహేశ్ కథనం ప్రకారం ఉండవెల్లి గ్రామానికి చెందిన షేక్ సలీం బాషా (72) మంగళవారం గ్రామం నుంచి అలంపూర్ వైపునకు నడుచుకుంటూ వెళ్తుండగా వెనకాల నుంచి బైక్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో షేక్ సలీం బాషాకు తీవ్ర గాయాలు కావడంతో కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడని మృతుడి కుమారుడు షేక్ అబ్దుల్ రెహమన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రెండు బైక్‌లు ఢీ : ఇద్దరికి గాయాలు

మల్దకల్, జనవరి 29 : మండలంలోని సద్దలోనిపల్లి స్టేజీ సమీపంలో మంగళవారం రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి . గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన సంకటి లవన్న గ్రామం నుంచి మల్దకల్‌కు వస్తుండగా అదే సమయంలో అయిజ నుంచి గద్వాలకు వెళ్లే మరో బైక్ ఢీకొట్టగా ఇద్దరికి గాయాలయ్యాయి. వీరిని వెంటనే అంబు ల్స్‌లో గద్వాల దవాఖానకు తరలించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషయంగా ఉండడంతో కర్నూల్ ప్రభుత్వ దవా ఖానకు తరలించినట్లు తెలిపారు.

రాజకీయ ఒత్తిళ్లకు అధికారులు బలి

వడ్డేపల్లి, జనవరి 29 : భూకబ్జాలు చేస్తూ అధిక వడ్డీలకు ఇస్తూ వారి ఆస్తులు, పొలాలను స్వాధీనం చేసుకుంటూ ప్రభుత్వ భవనాలను కబ్జా చేస్తున్న తనగల సీతారామిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని పోలీసులు, కలెక్టర్‌కు ఫిర్యాదులు చేసినా రాజ కీయ ఒత్తిళ్లకు తలొగ్గి అతడి చర్యలు తీసు కోలేదని మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి విమర్శించారు. శాంతినగర్‌లో గడ్డం శ్రీనివాసులు నివాసం వద్ద బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లా డారు. సీతారా మిరెడ్డి తనగల గ్రామంలోని డ్వాక్రా భవనాన్ని ఆక్ర మించితే అధికారులు ఏమిచేస్తున్నారని, రాజకీయ నాయకులు అధికారులను పనిచేయడం లేదని ఆరో పించారు. మాజీ ఎమ్మెల్యే సంప త్‌కుమార్ అతడిని కాపాడుతున్నాడన్నారు. అనంతరం సీతారామి రెడ